
అందోల్: అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ చైర్మన్ భిక్షపతి, నాయకులు

## మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు

అందోల్, డిసెంబర్ 13 : అందోల్ హౌసింగ్‌బోర్డు కాలనీలోని ఆయప్ప స్వామి దేవాలయంలో బుధవారం మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్టేట్ ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి, స్టేట్‌మార్కుఫెడ్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం, శంకర్, మహేశ్‌యాదవ్, మారుతి, లక్ష్మణ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గుమ్మడిదల/జిన్నారం,డిసెంబర్ 13 : జిన్నారం, గుమ్మడిదల మండలాల్లోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని గుమ్మడిదల ఏడీఈ శ్రీకాంత్, బొంతపల్లి ఏఈ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా జిన్నారం, గుమ్మడిదల, బొంతపల్లి, దుండిగల్ ఏయిర్‌ఫోర్స్ అకాడమీ, గడ్డపోతారం ఎస్ఎస్1,2 పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

మునిపల్లి, డిసెంబర్ 13 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని లని బుధవారం మునిపల్లి అదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి అన్నారు. ఈ నెల(డిసెంబర్) 8,9,10న మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని బాదేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్–17 బాల,బాలికల రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నీలో మునిపల్లి అదర్శ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## క్యాంటీన్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి, డిసెంబర్13 :జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో నూతనంగా ఎంపికైన పోలీసులకు భోజనం ఏర్పాటు చేసేందుకు క్యాంటీన్ నిర్వహణకు టెండర్లను ఆహ్వానిస్తున్నామని ఎస్పీ చెన్నూరి రూపేశ్ బుధవారం తెలిపారు. కంది మండల పరిధిలోని చిద్రుప్ప పోలీసు శిక్షణ కేంద్రంలో తొమ్మిది నెలల పాటు నాణ్యమైన భోజనం అందించేందుకు ఉత్సాహవంతులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. క్యాంటీన్ ఏర్పాటుకు దరఖాస్తులు చేసుకునేందుకు టెండర్ పత్రాల అమ్మకం ఈ నెల 14 నుంచి 16 వరకు అవకాశం ఉందన్నారు. టెండర్ పత్రాలకు రూ.500 చెల్లించి పొందాలని ఎస్పీ సూచించారు. వివరాలకు డీటీసీ ఆర్ఐ శ్రీనివాస్‌రావ్ ఫోన్ నంబర్: 8328451992 వివరాలకు డీటీసీ కార్యాలయంలో కాంతయ్య ఫోన్ నంబర్: 9491231418లను సంప్రదించాలని కోరారు.

## బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షమే..

సంగారెడ్డి, డిసెంబర్13: బీఆర్ఎస్ ఎల్లప్పుడు ప్రజల పక్షానే ఉంటూ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నదని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు అఖిల్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసానికి వెళ్లి మొక్కను అందజేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడతామన్నారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో మహేశ్, రమేశ్ తదితరులు ఉన్నారు.


ఎమ్మెల్సీ కవితకు మొక్క అందజేస్తున్న నాయకులు

## హరీశ్‌రావుకు శుభాకాంక్షల వెల్లువ



హైదరాబాద్‌లోని మాజీ మంత్రి హరీశ్‌రావు నివాసంలో మునిపల్లి ఎంపీపీ శైలజా శివశంకర్, జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. సిద్దిపేట ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. వారి వెంట నాయకులు సాయికుమార్, శివశంకర్, రాయికోడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణ, నేతలు ఉన్నారు.

**-మునిపల్లి,డిసెంబర్ 13**



మాజీ మంత్రి హరీశ్‌రావును బుధవారం న్యాల్‌కల్ జడ్పీటీసీ స్వప్నకుమారి దంపతులు కలిశారు. జడ్పీటీసీ స్వప్నకుమారి పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. మండల నాయకులు ఉన్నారు.

**-న్యాల్‌కల్, డిసెంబర్ 13**

## ఎమ్మెల్యే 'గూడెం'కు శుభాకాంక్షలు



పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలో హ్యాట్రిక్ విజయం సాధించడంతో పలు సంఘాల నాయకులు బుధవారం పటాన్‌చెరులోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గుమ్మడిదల మండలానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ విజయ, జడ్పీటీసీ కుమార్‌గౌడ్‌తో పాటు రైతు సంఘం నాయకులు ఉన్నారు.

**-గుమ్మడిదల, డిసెంబర్ 13**

## మూడు ఏటీఎంల్లో చోరీ

సదాశివపేట, డిసెంబర్ 13 : పట్టణంలోని మూడు ఎస్‌బీఐ ఏటీఎంల్లో గుర్తు తెలియని దుండగలు చోరీకి పాల్పడ్డారు. మంగళవారం అర్ధరాత్రి బసవేశ్వర మందిరం రోడ్డు, గాంధీచౌక్, బాలికల ఉన్నత పాఠశాల పక్కన గల ఎస్‌బీఐ ఏటీఎంల్లో ప్రవేశించిన దొంగలు గ్యాస్ కట్టర్ సాయంతో ఏటీఎం మిషన్ పగులగొట్టి నగదును అపహరించారు. సీసీ కెమెరాల్లో రికార్డు కాకుండా వైట్ కలర్ స్ప్రే వేసి డబ్బులు దొంగిలించారు. ఏటీఎంల్లో చోరీ జరిగినట్లు బ్యాంకు సిబ్బంది బుధవారం పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలాలకు చేరుకున్న పోలీసులు క్లూస్ టీంతో విచారణ చేపట్టారు. వేలిముద్రలు సేకరించారు. మూడు ఏటీఎంల్లో ఎంత డబ్బు దొంగిలించారన్నది విచారణలో తేలనున్నదని సీఐ నవీన్‌కుమార్ తెలిపారు.

## రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

అమీన్‌పూర్, డిసెంబర్ 13 : అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బందం కొమ్ము కమాన్ నుంచి అమీన్‌పూర్ గాంధీ విగ్రహం వరకు సుమారు రూ.7 కోట్లతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పరిశీలించారు. ఆయన వెంట కౌన్సిలర్ బిజిలి రాజు, ఏఈ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత

అమీన్‌పూర్, డిసెంబర్ 13 : అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని నర్రెగూడెంలో సర్వే నంబర్ 993, 1112 ప్రభుత్వ భూముల్లో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను బుధవారం సంబంధిత అధికారులు, సిబ్బంది కూల్చివేశారు. అమీన్‌పూర్ తహసీల్దార్ గౌరీవాత్సల్య ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ స్థలాల్లో ఎవరైనా అక్రమంగా నిర్మాణాలను చేపడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

రామచంద్రపురం, డిసెంబర్ 13 : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ పుష్పానగేశ్ అన్నారు. బుధవారం గచ్చిబౌలిలోని జోనల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు డివిజన్‌లోని పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌కు విన్నవించారు.

## వీరభద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు

గుమ్మడిదల, డిసెంబర్ 13 : బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల సమక్షంలో బుధవారం లెక్కించారు. మండలంలోని వీరన్నగూడెంలోని బొంతపల్లి వీరభద్రస్వామి హుండీ ఆదాయాన్ని దేవాదాయధర్మాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, ఇన్‌స్పెక్టర్ రంగారావు, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి శశిధర్‌గుప్తా సమక్షంలో మూడు నెలల కానుకలతో పాటు కార్తికమాసంలో వచ్చిన కానుకలను లెక్కించగా, రూ.12,57,658 లక్షలు వచ్చినట్లు ఏసీ శివరాజ్ తెలిపారు. హుండీలెక్కింపును వేములవాడ దేవస్థానం రాజరాజేశ్వరీ సేవాసమితి నిర్వహించారు. ఏఎస్సై రాజు, వీరన్నగూడెం ఉపసర్పంచ్ కుమార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు రవీంద్రమూర్తి, సోమయ్య, మాజీ ధర్మకర్తల లక్ష్మీనారాయణ, అర్చకులు పాల్గొన్నారు.


చింతా ప్రభాకర్‌ను సన్మానిస్తున్న భవానీ భవసార్ క్షత్రీయ సమాజం సభ్యులు

## 'చింతా'కు అభినందనల వెల్లువ

సదాశివపేట, డిసెంబర్ 13 : ఎమ్మెల్యే చింతాప్రభాకర్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. బుధవారం భవసార క్షత్రియ సమాజం సభ్యులు, లోపలికోట పద్మశాలీ సంఘం సభ్యులు ఎమ్మెల్యే నివాసంలో చింతా ప్రభాకర్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భవసార క్షత్రియ సమాజం అధ్యక్షుడు వాదోని చంద్రశేఖర్, సభ్యులు శ్రీనివాస్, తులసీదాస్, పాండురంగం, అర్జున్, అమర్‌నాథ్, త్రియంబక్, హరికిషన్, నర్సింగ్‌రావు, రాజు, లోపలికోట పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథం, గున్నాల సత్యం, గోపాల్, గణేశ్, మనోహర్, ప్రభాకర్, నర్సింగరావు, సంజు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.


చింతా ప్రభాకర్‌ను సన్మానిస్తున్న లోపలికోట పద్మశాలీ సంఘం సభ్యులు


यूको बैंक (भारत सरकार का उपक्रम) యూకో బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)

కూకట్‌పల్లి శాఖ (1906), MIG # 289, రోడ్ నం. 4, KPHB కాలనీ, హైదరాబాద్ - 500072. టెలిఫోన్: 040-23055842/23057842, మొబైల్ నం. 7815894995

**ఇ–వేలం అమ్మకం ప్రకటన (SARFAESI చట్టం 2002 క్రింద)**

**స్థిరాస్తి అమ్మకం కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద 15 రోజుల ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002)లోని రూల్స్ 5,6,7,8 & 9తో చదుబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI యాక్ట్) క్రింద బ్యాంక్‌కు తనఖాపెట్టిన స్థిరాస్తి వేలం అమ్మకం. బ్యాంక్ బకాయి రాబట్టుకొనుట కొరకు **''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా'' ప్రాతిపదికన** దానిని విక్రయించు హక్కుతో దిగువ తెలిపిన రుణగ్రహీతల ఖాతాలలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా అధీకృత అధికారి దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

**రుణగ్రహీత పేరు:** M/s **ప్రసాద్ మోటార్స్, యజమాని & హామీదారు:** **శ్రీ మెండు ప్రసాదరావు,** రిజిస్టర్డ్ ఆఫీస్ చిరునామా : ప్లాట్ నం. 25, సర్వే నం. 91, టెలికాం నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, పిన్ కోడ్–500032.

**బకాయి మొత్తం:** మా **డిమాండ్ నోటీసు తేది: 27.05.2022** మరియు **స్వాధీనతా ప్రకటన తేది: 05.09.2022** ప్రకారం 31.12.2021 నాటికి **రూ. 126,75, 544.27/–** + 31.12.2021 నుండి వర్తించని వడ్డీ మరియు ఛార్జీలు.

**స్థిరాస్తుల వివరణ**

**ఆస్తి నం.1: శ్రీ మెండు ప్రసాద రావు** పేరున గల డాక్యుమెంట్ నం. 2513/2014 ప్రకారం నమోదైన, సంగారెడ్డి సబ్–రిజిస్ట్రార్ ఆఫీస్‌లో GP క్రింద మెదక్ జిల్లా, సంగారెడ్డి మండలం, ఇంద్రకరణ్ గ్రామం వద్ద గల 1504.98 చ.మీటర్లకు సమానమైన 1800 చ.గజాలు (మొత్తం – తొమ్మిది ప్లాట్లు & ఒక్కొక్క ప్లాట్ విస్తీర్ణం 200 చ.గజాలు) మొత్తం విస్తీర్ణం, సర్వే నం. 105/AA/1లో నంబర్లు 35,36,37,38,39,43,44,45 మరియు 46 కలిగిన ఖాళీ ప్లాట్ యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం. 42 మరియు 40, **దక్షిణం:** ప్లాట్ నం. 34 మరియు 47, **తూర్పు:** 30అ. వెడల్పు రోడ్, **పడమర:** 30అ. వెడల్పు రోడ్.

**రిజర్వు ధర : రూ. 1,36,80,000/-, బయానా : రూ.13,68,000/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ.50,000/-**

**ఆస్తి నం.2:** శ్రీ మెండు ప్రసాదరావు పేరున గల నర్సాపూర్ వద్ద సబ్–రిజిస్ట్రార్ ఆఫీస్‌లో డాక్యుమెంట్ నం. 2410/2015 ప్రకారం నమోదైన, రిజిస్ట్రేషన్ సబ్–జిల్లా నర్సాపూర్, ఇంద్రకరణ్ గ్రామ పంచాయతీ క్రింద మెదక్ జిల్లా, సంగారెడ్డి మండలం, ఇంద్రకరణ్ గ్రామం వద్ద గల 252 చ.గజాలు లేదా 210.69 చ.మీటర్ల విస్తీర్ణం, ప్లాట్ నం. 54, సర్వే నం. 105/AA/1లో ఖాళీ స్థలం యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** 33 అ.వెడల్పు రోడ్, **దక్షిణం:** పొరుగువారి భూమి, **తూర్పు:** ప్లాట్ నం.53, **పడమర:** ప్లాట్ నం. 55

**రిజర్వు ధర : రూ.19,15,000/-, బయానా : రూ.1,91,500/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,000/-**

**వేలం తేది & సమయం: 28.12.2023 మ॥ 1.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య**

**ఆస్తి తనిఖీ తేది: 23.12.2023న ఉ॥ 9.00 గం. నుండి ఉ॥ 11.00 గం. మధ్య**

**బయానా డిపాజిట్ (EMD) దాఖలుకు ఆఖరి తేది: 27.12.2023న సా॥ 4.00 గం. వరకు**

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు బ్యాంక్ వెబ్‌సైట్ **https://www.ucobank.com** దర్శించండి. అమ్మకం వెబ్‌సైట్ **https://mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp** వద్ద ఏర్పాటు చేసిన ఇ–వేలం ప్లాట్‌ఫారం ద్వారా **28.12.2023న మ॥ 1.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య** దిగువ సంతకందారుచే నిర్వహించబడుతుంది. కాగోరు బిడ్డర్లు సంప్రదించండి. బ్రాంచ్ మేనేజర్, యూకో బ్యాంక్, కూకట్‌పల్లి శాఖ, హైదరాబాద్–500 085.

**తేది: 13.12.2023, ప్రదేశం: హైదరాబాద్** **సం/– అధీకృత అధికారి, యూకో బ్యాంక్.**